W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

24-3-2025





06

## తాగునీటికి తండ్లాడుతున్న మూగజీవాలు

**నేలకొండపల్లి, మార్చి 23 మహా:** నేలకొండపల్లి మండల కేంద్రంలో మహా కెమెరాకు చిక్కిన సన్నివేశం, నాలుగురోజులుగా ఎండలు 38 నుంచి 40 డిగ్రీలకు చేరడంతో మూగజీవాలకు తాగునీరు లేక తండ్లాడుతున్నాయి.



10

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండా పోరాటాలు

- దేశం కోసం ప్రాణాలు అర్పించిన
- పోరాట యోధుడు భగత్ సింగ్
- దేశ సంపద కొద్దిమంది చేతులోనే కేంద్రీకృతమై ఉంది
- బిజెపి మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జగ్గుల జాన్ వెస్లీ

**బోనకల్, మహా:** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన పోరాట యోధుడు భగత్ సింగ్ అని ఆయన స్ఫూర్తితోనే దేశంలో పోరాటాలు నిర్వహిం చనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. మండల పరిధిలోనే పెద్దబీరవల్లి గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.

# సొంతింటి కల నెరవేరుస్తాం



08

## 25 లక్షల ఇండ్లు నిర్మిస్తాం

### ముఖ్యమంత్రి పర్యటనలో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేరడానికి ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో అసంపూర్తిగా 117 ఉన్న ఇండ్లను ఏడు కోట్ల 36 లక్షల 50 వేల రూపాయలతో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయకతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పేద కుటుంబాలను గుర్తించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని, గత పది సంవత్సరాల కాలంలో ఇల్లు కట్టించి అసంపూర్తిగా వదిలివేగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరమ్మతులు చేసి, అన్ని వసతులు కల్పించి పేదవారికి అందజేశామని పేర్కొన్నారు.



02

## దేశం, ధర్మం కోసం బలంగా నిలిచేది బీజేపీనే

- నా అభివృద్ధికి మీ సహకారం అత్యవసరం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

దేశం కోసం, ధర్మం కోసం కేవలం భారతీయ జనతా పార్టీనే అహర్నిశలు శ్రమిస్తోందని, దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణలో బీజేపీది కీలక పాత్ర అని పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం రాత్రి ప్రగతి పాఠశాల, కళాశాల మిత్రులు, గురువులు, అనుచరులు కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
24-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# దేశం, ధర్మం కోసం బలంగా నిలిచేది బీజేపీనే

## నా అభివృద్ధికి మీ సహకారం అత్యవసరం.. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం - మహా:** దేశం కోసం, ధర్మం కోసం కేవలం భారతీయ జనతా పార్టీనే అహర్నిశలు శ్రమిస్తోందని, దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణలో బీజేపీది కీలక పాత్ర అని పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం రాత్రి ప్రగతి పాఠశాల, కళాశాల మిత్రులు, గురువులు, అనుచరులు కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కోసం అందరి సహకారం అత్యవసరం అని పేర్కొన్నారు. బీజేపీ భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో బీజేపీని బలపరిచేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పార్టీకి అంకితభావంతో పనిచేసినప్పుడే, అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, స్నేహితులు, మిత్రులు, కార్యకర్తలు, ప్రజలు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీ దేశ రాజకీయాలను మార్గనిర్దేశం చేసే గొప్ప శక్తిగా ఎదిగిందని, ఈ పదవికి వస్తే మరింత బాధ్యతతో పనిచేయాలని తాను భావిస్తున్నానని నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. దేశ రక్షణ, జాతీయ సమగ్రత, హిందుత్వ పరిరక్షణ బీజేపీ అజెండా అని స్పష్టం చేశారు. బీజేపీ నియమాలను నమ్మి, పార్టీ కోసం పనిచేసే ప్రతీ కార్యకర్తను కాపాడేందుకు, వారికి అండగా ఉండేందుకు తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.దేశాన్ని ప్రేమించేవారికి, ధర్మాన్ని నమ్మేవారికి, భారతీయ సంస్కృతిని కాపాడదలిచినవారికి బీజేపీయే ఆశాజ్యోతి అని మరోసారి స్పష్టంగా వెల్లడించారు. ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను మరింత వివరిస్తూ,



అందరి సహకారంతో భవిష్యత్‌లో బీజేపీని ఖమ్మం జిల్లాలో మరింత బలపరిచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మిత్రులు, అనుచరులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోటేశ్వరరావును అభినందించారు. ఆయన నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో బీజేపీ మరింత బలపడాలని, పార్టీ తరపున విశేషమైన సేవలందించాలని ఆకాంక్షించారు. పార్టీ పట్ల కార్యకర్తలు మరింత నిబద్ధతతో పని చేయాలని, బీజేపీ లక్ష్యాలను ప్రజల్లోకి చాటేందుకు ప్రతీ కార్యకర్త అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రగతి స్కూల్, కళాశాల వైరా కు చెందిన దామ వెంకటేశ్వరావు, జాలాది భద్రయ్య తో పాటు చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## పేదలకు రంజాన్ తోపాను అందజేస్తున్న గౌసుద్దీన్





**కారేపల్లి, మహా:** ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు కావలసిన నిత్యావసర వస్తువుల సామాగ్రిని బిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ ఆదివారం పంపిణీ చేశారు.కారేపల్లి మండల కేంద్రంలో గల గౌస్ నివాసంలో సుమారు 152 పేద ముస్లిం కుటుంబాలకు విశ్రాంత ఉపాధ్యాయుడు,ముస్లిం కుల పెద్ద మహమ్మద్ బాబు చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాబు సాహెబ్ మాట్లాడుతూ..మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని ఆయన అన్నారు.ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకమని వివరించారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ మాజీ వార్డు సభ్యులు చాంద్ మియా, ఉద్యమకారుడు సోమందుల నాగరాజు,ఖలిలుల్లా ఖాన్,సద్దాం,ఫిరోజ్,ముస్తఫా,మోసిన్, హజార్,అబ్దుల్ వాహెబ్,షేక్ ఆసిఫ్,టోహిన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదారం ఏజీసీఎం చర్చిలో ఉచిత వైద్య శిబిరం



**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని మాదారంలో గల ఏజీసీఎం ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం ప్రాంగణంలో ఆదివారం ఖమ్మం పట్టణానికి చెందిన అభయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.దైవ వర్తమానికులు ఎం.ఏలియా ఆధ్వర్యంలో అభయ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, చిన్నపిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో ప్రముఖ వైద్యులు సుదానా సిద్ధార్థ,పరకాల రాము గౌడ్, బాలకృష్ణయ్యలు గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఏలియా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.శస్త్ర చికిత్సలు అవసరం ఉన్నవారిని ఖమ్మం తరలించి వైద్యం అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్,జాన్ వెస్లీ(కాసాని శ్రీనివాస రావు)సత్యపాల్,థామస్, సైమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



**బోనకల్,మహా:** మండల కేంద్రం లోని స్థానిక వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట భవన మునందు బ్రిటిష్ వారికి ముచ్చ మటలు పట్టించిన విప్లవ వీరుడు భగత్ సింగ్,రాజ్ గురువు, సుఖదేవుల 94వ వర్ధంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కార్యదర్శి కిలారి సురేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని భగత్ సింగ్ ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో పాపినేని రామనర్సయ్య,దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు,పిల్లలమర్రి అప్పారావు,బూర్గుల అప్పచారి,బంధం వెంకటరాజ్యం, ఉప్పర నవ్య, గుగులోతు నరేష్, కూచిపూడి మురళి,చలమల హరికిషన్ రావు, చలమల అజయ్, ఉప్పర శ్రీను, దొండపాటి సత్యనారాయణ,చేపూరి వెంకటేశ్వర్లు,మర్రి సాయికుమార్,గుండగాని నరేంద్ర, తెల్లాకుల శ్రీనివాస్,బి గోపి తదితరులు ఉన్నారు,



# రహదారుల పునర్నిర్మాణం

## మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**అభివృద్ధి వేగవంతం చేయాలి** | **ఖమ్మం జిల్లాలో రహదారి విస్తరణకు ప్రణాళికలు** | **ఖమ్మం జిల్లాలో రహదారి విస్తరణకు ప్రణాళికలు** | **మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం - మహా:** రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా, రహదారి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి, వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు రహదారి పనులను పూర్తి చేయాలని కట్టుబడింది. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార , పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి, రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూ. 2.85 కోట్లతో గుర్రాలపాడు – కొత్త నారాయణపురం బీటీ రహదారి, రూ. 2.04 కోట్లతో వెంకటగిరి ఎస్సీ–బీసీ కాలనీ నుండి ఖమ్మం గుదిమళ్ల జెడ్పీ రహదారి, రూ. 1.95 కోట్లతో గుదిమల్ల – తొర్రివాగు డొంక రైస్ మిల్లు రహదారి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి “అభివృద్ధి అనేది ఆగిపోకూడదు. వర్షాకాలం వచ్చేలోపు ఈ రహదారి పనులను పూర్తి చేయడం అత్యంత కీలకం. ప్రజలకు ప్రయోజనం కలిగేలా, నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి. ప్రభుత్వం మౌలిక సదుపాయాల విస్తరణలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. ప్రజలకు ప్రయోజనం కలిగేలా, సమయానుసారంగా పనులు పూర్తి చేయడం అధికారుల బాధ్యత” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆర్ అండ్ బి ఎస్.ఈ హేమలత, ఆర్డీఓ నరసింహారావు, పంచాయతీరాజ్ ఈ.ఈ వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



### అధికారులు ప్రణాళికలు రచించాలి

ప్రభుత్వం ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అధికారులను సమగ్ర ప్రణాళికలు రూపొందించాల్సిందిగా మంత్రి సూచించారు. రహదారి నిర్మాణంలో నాణ్యతను కచ్చితంగా పాటించాలని, దీర్ఘకాలం ఉపయోగపడేలా పనులను చేపట్టాలని సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి గుదిమల్లలోని తిరుపతమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి పనులపై స్థానికులతో చర్చించి, అవసరమైన మౌలిక సదుపాయాల విస్తరణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



# శ్రీ సీతారామ కళ్యాణంకు రారండి..!

## భద్రాద్రి కళ్యాణ మహోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం

### రాములవారి తిరుకల్యాణానికి మహోన్నత ఏర్పాట్లు ..సీఎంతో సమీక్ష

**భద్రాచలం - మహా:** భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబు చేస్తున్న వేళ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో ఆలయ అర్చకులు, అధికారులు కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. భద్రాచల మహాక్షేత్రంలో రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జరిగే తిరుకల్యాణ మహోత్సవం విశిష్టతను వివరిస్తూ, ఈ సాంస్కృతిక ధార్మిక ఉత్సవానికి ముఖ్యమంత్రి ప్రత్యేక హాజరు కావాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులను కూడా అధికారికంగా ఆహ్వానించారు. భద్రాచలం ఆలయ పవిత్రతను, రామాయణ ఇతిహాసంలో దాని స్థానం, శ్రీరామచంద్రస్వామి కళ్యాణోత్సవ మహిమను అర్చకులు వివరించారు. ఈ పర్వదిన వేడుకల వైభవాన్ని ప్రచారం చేసేందుకు రూపొందించిన ప్రత్యేక వాల్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "భద్రాద్రి రాములవారి కళ్యాణం అనేది కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, ఇది భక్తి, ఆధ్యాత్మికత, సంస్కృతి, సంప్రదాయాల మహా సంగమం. లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఈ పవిత్ర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ప్రకటించారు.



## భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక ఆదేశాలు

భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణ విస్తరణ, రహదారి విస్తరణ, భక్తుల వసతి, నీటి సరఫరా, పార్కింగ్, అన్నదాన సత్రాల ఏర్పాటుపై సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. భద్రాద్రి ఆలయ పరిసరాల్లో అవసరమైన భూసేకరణపై వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, "భద్రాచల రామాలయానికి అపురూపమైన మహిమ ఉంది. భక్తుల కష్టనష్టాలు తొలగించేలా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది" అని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం పూర్తి స్థాయిలో ప్రణాళిక సిద్ధం చేయాలని, దేవాదాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. భక్తులకు అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.



## సీఎం సమక్షంలో భద్రాద్రి మహోత్సవ ఏర్పాట్ల సమీక్ష

ఈ సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవాలకు భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక గ్యాలరీలు, తాత్కాలిక వసతి కేంద్రాలు, నీటి సరఫరా పథకాలు, పార్కింగ్ ప్రాంతాల విస్తరణపై సమగ్ర ప్రణాళిక రూపొందించామని అధికారులు వెల్లడించారు. భద్రాచలం బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర మంత్రిమండలి ముఖ్య నేతలంతా హాజరు కానున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన ఘట్టమైన శ్రీరామ కళ్యాణానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు హాజరవుతారని, దేవాదాయ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. భద్రాచలం కళ్యాణోత్సవ వైభవాన్ని తిలకించేందుకు లక్షలాది భక్తులు తరలి రానున్న నేపథ్యంలో, ఈసారి బ్రహ్మోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక స్థాయిలో నిర్వహించాలని కసరత్తు చేస్తోంది. భద్రాద్రి భక్తుల తాపత్రయానికి తగినట్టుగా, ఈ ఏడాది రామనవమి వేడుకలు అత్యంత విశిష్టంగా జరగబోతున్నాయి.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**బోనకల్, మహా:** కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు 2225 రూపాయలు ఇచ్చిన ధరకే సొసైటీల ద్వారా కొనుగోలు చేయాలని మండలం కేంద్రంలో బోనకల్ గ్రామంలో మొక్కజొన్నల కల్లాలను పరిశీలించిన బిజెపి నాయకులు గూగులోత్ నాగేశ్వరారావు డిమాండ్ చేశారు,సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు నరేంద్ర మోడీ ప్రభుత్వం 2225 రూపాయలు మద్దతు ధర ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంతో మార్కెట్ తరుపున ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఖమ్మం జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకే తమ పంటను అమ్ముకోవాల్సి వస్తుందని బాధపడుతున్నారని,రోజుకు ఒక రేటు పెడుతున్నారని అన్నారు,ఎకరానికి 40 వేల ఖర్చు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు,అకాల వర్షం భయంతో ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సి వస్తుందని తెలిపారు,ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు పది లక్షల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వ అధికారుల అలసత్వం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మొక్కజొన్న కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు వీరపనేని అప్పారావు, జిల్లా ఓబీసీ నాయకులు గంగుల నాగేశ్వరావు,మండల నాయకులు అఖిల్ రైతులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



**మహా భద్రాచలం:** శ్రీరామ నవమి నాడు శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించిందానికి భద్రాద్రి పుణ్యక్షేత్రం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాడానికి భద్రాద్రి వచ్చిన మంత్రి ఆలయ పరిసరాలలో చేపడుతున్న నవమి పనులను పరిశీలించారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, అధికారులు పాల్గొన్నారు.

## గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం



**మహా భద్రాచలం:** భద్రాచలం బ్రిడ్జి క్రింద గోదావరిలో మృత దేహం ప్రత్యక్షం అయింది. బ్రిడ్జి మీద ప్రయాణించే వాహన చోదకులు మృతదేహాన్ని గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. మృత దేహాన్ని ఒడ్డుకు చేర్చి పోస్టుమార్టం కొరకు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఎరుపురంగు టీ షర్ట్, నలుపురంగు షాట్ ధరించి వున్నాడు. అతని చేతిపై రజని అనే పచ్చ బొట్టు ఉన్నాదని, మొహం గుర్తు పట్టడానికి వీలు లేకపోవడంతో, వేసుకున్న బట్టలు బట్టి, చేతిపై ఉన్న గుర్తులు ఆధారంగా ఆచూకి తెలిసిన వారు 8712682107 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## జనార్ధన్ రావుకు నివాళులర్పించిన వాసిరెడ్డి రామనాథం

**బోనకల్,మహా:** మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన మండల మాజీ రైతుసంఘం నాయకులు,స్వర్గీయ చేబ్రోలు కోటయ్య,కుమారుడు తెలుగుదేశం పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు,సీనియర్ నాయకులు చేబ్రోలు జనార్దన్ రావు (బుజ్జులు) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఆయనకు భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.జనార్దన్ రావు కుమారుడు గతంలో గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడుగా పనిచేసి, ప్రస్తుతం వృత్తిరిత్యా ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేస్తున్నాడు. జనార్ధన్ రావు మృతదేహాన్ని ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు.వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలిపారు. పార్టీ స్థాపించిన నాటి నుండి, పార్టీలో కొనసాగుతూ, పార్టీ అభివృద్ధి కృషిచేసారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.



# రామయ్య పెండ్లికి సీఎంకి ఆహ్వానం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన రామాలయం అధికారులు

**మహా భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 శ్రీరామ నవమి నాడు నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణం కు రావాలని కోరుతూ... ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, కొండా సురేఖ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రామాలయం అధికారులు శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల గోడ ప్రతి ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రామాలయం వేద పండితులు ముఖ్యమంత్రి కి వేద ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ కృష్ణవేణి, ఈ ఓ రమాదేవి, ఏ ఈ ఓ శ్రావణ్ కుమార్ ప్రధాన అర్చకులు విజయ రాఘవన్, స్థానాచార్యులు స్థల సాయి, అర్చకులు పాల్గొన్నారు.

# స్కూల్ ఆవరణలో మంటలు



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మాన్ పోర్ట్ హైస్కూల్ ఆవరణలో ఈరోజు అగ్ని ప్రమాదం సంభవించింది. చెట్లు నరికిన కొమ్మలు, చెత్తాచెదారం ఒకచోట డంప్ చేయబడటంతో మంటలు అంటుకుని దట్టమైన పొగ వ్యాపించింది. సమీప నివాసితులు వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించగా, వారు హుటాహుటిన స్పందించి ఫైర్ డిపార్ట్మెంట్‌కు తెలియజేశారు. ఫైర్ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహించినందున, మున్సిపల్ అధికారులు వారికి రూ. 15,000 జరిమానా విధించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు. ఖమ్మం నగరపాలక సంస్థ 29వ డివిజన్‌కు చెందిన జవాన్ వెంకటేశ్వర్ల, జేసిబి డ్రైవర్ బాబు తమ విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఘటన వెలుగు చూసింది.సానిటరీ సూపర్వైజర్ ఆదేశాల మేరకు వారు చెత్త తొలగింపు పనిని నిర్వహించాల్సి ఉండగా, ఆ పనిని పక్కనపెట్టి ప్రైవేట్ ఫ్లాట్‌లో వ్యక్తిగత పనులు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు.ఈ కారణంగా, అధికారిక విధులను నిర్లక్ష్యం చేసినట్లు గుర్తించి, సానిటరీ సూపర్వైజర్ ఆదేశాల మేరకు ఇద్దరికీ ఐదు రోజుల జీతం కోత విధించారు. ప్రభుత్వ విధులను సక్రమంగా నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తు చేశారు.

మహా పత్రిక



# తాగునీటికి తండ్లాడుతున్న మూగజీవాలు

**నేలకొండపల్లి, మార్చి 23 మహా:** నేలకొండపల్లి మండల కేంద్రంలో మహా కెమెరాకు చిక్కిన సన్నివేశం, నాలుగురోజులుగా ఎండలు 38 నుంచి 40 డిగ్రీలకు చేరడంతో మూగజీవాలకు తాగునీరు లేక తండ్లాడుతున్నాయి.వాగులు ఎండి పోవడంతో పశువులు, పక్షులు, కోతులు తాగడానికి నీరు దొరక్కపోవడంతో అల్లాడుతున్నాయి. ఇటీవల మండల కేంద్రానికి వందల సంఖ్యలో కోతులు చేరి నానా హంగామా చేస్తుండగా ప్రజలు నాటిని ఇళ్లలోకి రానివ్వకుండా తరుముతుండడంతో గడచిన రెండు మూడు రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో తాగునీరు కూడా దొరకక అల్లాడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల వద్ద లీకేజీ అవుతున్న నల్లాల వద్దకు చేరి వాటి దాహార్తిని తీర్చకుంటున్నాయి. పక్షుల దాహార్తిని తీర్చడానికి మండల ప్రజలు అక్కడక్కడ చెట్లకు మట్టి తొట్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ తొట్లను ఏర్పాటు చేసి నీటిని పోసి పక్షి జాతులను రక్షిస్తున్నారు.

# గ్యారంటీల అమలుకై కదం తొక్కండి

**నెలకొండపల్లి,మార్చి 23 మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న స్థానిక మండల కార్యాలయాల ఎదుట సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాకు వ్యవసాయ కూలీలు, రైతులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామారెడ్డి పిలుపునిచ్చారు. ధర్నా జయప్రదం కోరుతూ ఆదివారం మండలంలోని మోటాపురం, రాజేశ్వరపురం, చెన్నారం, మం మంద్రాజుపల్లి, బోదులబండ, అమ్మగూడెం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, ఆరెగూడెం తదితర గ్రామాలలో మైకు ద్వారా చేపట్టిన విస్తృత ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు విషయంలో




ప్రభుత్వం సరిపడా బస్సులను కేటాయించకపోవడంతో గర్భిణీలు, వృద్ధులు, దివ్యంగ మహిళలు, అనారోగ్యంతో ఉన్నవారు బస్సులో కూర్చునేందుకు సీట్లు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలంగాణ శెట్టిబలిజ సంఘం మండల నూతన కమిటి ఎన్నిక

**కొత్తగూడెం, మార్చి 23, మహా:** శెట్టిబలిజ సంఘం సభ్యులు 9 వార్డులు సమావేశమై శ్రీ కడలి లేడిబాబు అధ్యక్షతన నూతన మండల కమిటి ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా – సప్పిడి. కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా – మొల్లేటి రాము, కోశాధికారిగా దొంగ వెంకటరమణ, గౌరవ అధ్యక్షులుగా గుత్తుల సాగర్ ఎన్నిక అయినారు. దీనికి శెట్టిబలిజ సంఘం పెద్దలు అందరు హాజరైనారు. పెద్దలందరు శెట్టిబలిజ సంఘం కులం ను బీసీ గ్రూపు నుండి తెలంగాణ ఏర్పడి నుండి తెలంగాణ శెట్టిబలిజ కులం ను బి.సి. లో నుండి తొలగించారు. కావున ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం శెట్టిబలిజ కులంను బీసీ జాబితాలో చేర్చాలని అందరు కోరుచున్నాము.



# కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమాలు



**నేలకొండపల్లి, మార్చి 23 మహా:** కార్మికుల సంక్షేమం కోసం కార్మిక ఉద్యమాలు చేపట్టనున్నట్లు భవన కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎస్.కె. యాకోబ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడారు... భవన నిర్మాణ కార్మికుల కు 50 ఏళ్లు దాటిన కార్మికులకు షరతు లేకుండా రూ.5 వేల ఫించన్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలని కోరారు. భవిష్యత్ లో కార్మికుల కోసం మరిన్ని ఉద్యమాలు చేపట్టక తప్పదని అన్నారు. ఈ నెల 25 న మహబూబునగర్ లో జరిగే సంఘం మహాసభ ను విజయవంతం చేయాలని కోరారు.




# దేశం గొప్ప మహా మేధావులను కోల్పోయింది

**గాంధీనగర్లో భగత్ సింగ్ వర్ధంతి సభలో పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పృథ్వి**

**కారేపల్లి, మహా:** దేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావులను దేశం కోల్పోయిందని పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకులోతు అజయ్ అన్నారు. పి డి యస్ యూ, పి వై ఎల్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సింగరేణి మండలం గాంధీనగర్ లో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యు, పీవైఎల్ నాయకులు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కుల, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్, పీవైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాకేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి దేవా, నాయకులు నరేందర్, వినోద్ పాల్గొన్నారు.

# కేసీఆర్ వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ నాయకులు



**మధిర - మహా:** తెలంగాణ రాజకీయాల్లో మాటల ఘర్షణలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు తీవ్రంగా ఖండించారు. టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాజకీయాల్లో సంస్కారం తప్పనిసరి అని, వ్యక్తిగత దూషణలకు తావులేకుండా పదజాలాన్ని నియంత్రించుకోవాలని హితవు పలికారు. కేసీఆర్ తన ఎర్రవల్లి ఫాంహౌస్లో పార్టీ కార్యకర్తల సమావేశంలో టీడీపీ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం పట్ల ఆ పార్టీ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు పాల్గొన్నారు. మధిర రూరల్ మండల అధ్యక్షుడు మార్నీడు పుల్లారావు, కార్యదర్శి మాదల నరసింహారావు, రాష్ట్ర నాయకురాలు మేడిపల్లి రాణి, మధిర వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పాశం రామనాథం, మేడ వెంకటేశ్వరావు, వనమా వెంకటి, సట్టు వెంకటేశ్వర్లు, మేడేపల్లి కిషోర్, బి. రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వ్యాఖ్యలపై హరీష్ చంద్ర మండిపాటు



**ఖమ్మం - మహా:** టీడీపీ నేత కేతినేని హరీష్ చంద్ర మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడు కూటమి వల్లే గెలిచారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు అసత్యమని విమర్శించారు. "మీతో ఏ పార్టీ పొత్తు పెట్టుకుంటుందో ముందుగా చెప్పండి. బీజేపీతో జత కట్టేందుకు మీరు ఎంతగా ప్రయత్నించారో ప్రధాని మోదీగానే చెప్పారు. నిజాలను మరిచి, ప్రజలను మోసం చేసే ప్రయత్నం మానండి," అని హరీష్ చంద్ర అన్నారు. "తెలంగాణ ప్రజలు మిమ్మల్ని రెండు సార్లు నమ్మి గెలిపిస్తే, ఆంధ్రాలో పార్టీ పెట్టి, తెలంగాణ సొమ్ముతో మహారాష్ట్రలో పోటీ చేయలేదు?" అని ప్రశ్నించారు. "టీడీపీని విమర్శించే అర్హత మీకుందా? చంద్రబాబు పాలనలో అభివృద్ధి కనిపించింది.

FOLLOW: @ANNTELUGU
24-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రాజ్యాంగ రక్షణే ప్రధాన లక్ష్యం




**ఖమ్మం - మహా:** మనదేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి,మధిర, వైరా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం, జిల్లా స్థాయి సమీక్షా,సమావేశం నిర్వహించ నైనది, ఈ సమావేశంలో ఏఐసీసీ,టిపిసిసి, జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు, సిటి,బ్లాక్ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ మాల్ రెడ్డి రాంరెడ్డి తో పాటు వైరా, మధిర నియోజక వర్గాల ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్, వైరా,సత్తుపల్లి ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమాయి, మాజీ ఎమ్మెల్సీలు ,బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వర రావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, టి పి సి సి అధికార ప్రతినిది కొరివి వెంకటరత్నం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడుదాం





**వైరా - మహా:** జీవితాన్ని ప్రేమిస్తాం, మరణాన్ని ప్రేమిస్తాం, మేం మరణించి ఎర్రపూల వనంలో పూలై పూస్తాం. ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం, నిప్పురవ్వల మీద నిదురిస్తాం అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ సామ్రాజ్యవాదులపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల అతి పిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడుతామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వద్ద జరిగిన వర్ధంతి సభలో పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ "నన్ను చంపవచ్చు, కాని నా ఆలోచనలను చంపలేరు", "నా రక్తం వృథా కాదు, నా మృత్యువు వృథా కాదు, నా నెత్తురు కోనేరులో నవలోకం వికసిస్తుంది" అంటూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యువ కెరటం భగత్‌సింగ్ దేశమాత విముక్తి కోసం విజయమో వీర మరణమో అంటూ స్వాతంత్ర్య ఉద్యమంలో రాజీలేని పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంతో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొణిజర్ల, వైరా మండలాల కార్యదర్శులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు మచ్చా మణి, తోట నాగేశ్వరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి లో సీపీఐ(ఎం) కాగడాల ప్రదర్శన

**కారేపల్లి, మహా:** బ్రిటిష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి ఉరి కొయ్య నెక్కిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం కారేపల్లిలో సీపీఐ(ఎం) కాగడాల ప్రదర్శన నిర్వహించింది. భాగం రామ నరసయ్య భవన్ నుండి కాగడాల ప్రదర్శన ప్రారంభమై బస్టాండ్ సెంటర్ కు చేరింది. దేశం కోసం యువకులైన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడారని వారు పోరాట స్ఫూర్తి నీటి యువతకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర నాయకులు వజ్జా రామారావు, తలారి దేవ ప్రకాష్, ముండ్ల ఏకాంబరం, అన్నవరపు కృష్ణ, ముక్క సీతారాములు తదితరులు పాల్గొన్నారు.




# బాలిక జీవితాన్ని బలిగొన్న మోసం

## న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన

## గర్భవతిని చేసి పెళ్లి నిరాకరించిన యువకుడు

### వాటర్ ట్యాంక్ ఎక్కి ప్రాణత్యాగానికి సిద్ధమైన బాధితురాలు

**ఎర్రుపాలెం - మహా:** ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో ఓ అమాయక మైనర్ బాలిక ప్రేమ పేరుతో మోసపోయి, తన జీవితాన్నే ప్రశ్నార్థకంగా మార్చుకున్న విషాదకర ఘటన చోటుచేసుకుంది. నమ్మిన యువకుడి చేతుల్లోనే ఆమె మోసపోయి, చివరికి తన బాధను తెలియజేయడానికి ప్రాణం తీసుకోవాలనే స్థితికి చేరుకుంది.

### నమ్మకం.. మోసం.. నిరాశ.

17 ఏళ్ల యువతి తన గ్రామానికి చెందిన ముల్లంగి జమలయ్య (27) అనే యువకుడిపై విశ్వాసం ఉంచి, అతని ప్రేమను నమ్మింది. పెళ్లి మాటలు, మధురమైన మాటలతో ఆమెను ఆకర్షించిన అతను, చివరకు పెళ్లి చేసుకోవాలని చెప్పి శారీరకంగా దగ్గరయ్యాడు. కానీ, ఆ ప్రేమ నిజమైనదని నమ్మే లోపే ఆమె గర్భవతిగా మారింది. ఇదే విషయాన్ని జమలయ్యకు చెప్పినప్పుడు, అతడు ఒక్కసారిగా మారిపోయాడు. పెళ్లికి నిరాకరించి, తన బాధ్యతను పూర్తిగా వదులుకున్నాడు. తన జీవితాన్ని నాశనం చేసిన వ్యక్తి తనకు అండగా నిలబడకుండా పారిపోయాడని తెలుసుకున్న బాలిక, తీవ్ర మనోవేదనకు గురైంది.

### పోలీస్ స్టేషన్ ఎదుట కన్నీటి గాధ

బాలిక తల్లిదండ్రులు ఈ అన్యాయానికి న్యాయం కోరుతూ ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. కానీ, వారు ఎదుర్కొన్నది మౌనమే. కేసు నమోదు చేసినా, నిందితుడిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడం లేదనే భావన వారిలో పెరిగింది. సమాజం తన బాధను అర్థం చేసుకోవట్లేదనే ఆవేదనతో బాలిక ఊహించని నిర్ణయం తీసుకుంది. పోలీస్ స్టేషన్ ఎదుటే ఉన్న భారీ వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి, "నాకు న్యాయం చేయకపోతే, ఇక్కడినుంచే దూకి ప్రాణాలు తీసుకుంటాను!" అని గట్టిగా అరిచింది.

### ఉద్వేగంతో ఉక్కిరిబిక్కిరైన పరిస్థితి

బాలిక మాటలు విన్న స్థానికులు, పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆమెను కిందికి దింపేందుకు ప్రయత్నించారు. ఎవరూ స్పందించకపోతే తన ప్రాణాల మీదే పెట్టుకున్నట్లు కనిపించింది. కన్నీటితో, వేదనతో, విరుగుడు లేని నిస్సహాయతతో నిలబడి ఉన్న ఆ బాలికను చూస్తూ ప్రజలు గుండెల్లో వేదనను మోస్తూ నిలిచిపోయారు. విలవిలలాడిన తల్లిదండ్రులు, స్థానికుల అభ్యర్థనలకు, పోలీసుల భరోసాలకు చివరికి ఆమె ఒప్పుకుంది. చాలా కష్టపడి, ఎంతో భయభ్రాంతులతో, ఆమెను కిందకు దించగలిగారు.
బాలిక జీవితాన్ని నాశనం చేసిన నిందితుడికి కొందరు రాజకీయ మద్దతుదారులు ఉన్నారని ఆరోపణలు వచ్చాయి. అందువల్లే ఇప్పటివరకు అతనిపై కఠిన చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు.



# సొంతింటి కల నెరవేరుస్తాం

## 25 లక్షల ఇండ్లు నిర్మిస్తాం.. ముఖ్యమంత్రి పర్యటనలో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం: మంత్రి పొంగులేటి

**మహా భద్రాచలం:** ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేరడానికి ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో అసంపూర్తిగా 117 ఉన్న ఇండ్లను ఏడు కోట్ల 36 లక్షల 50 వేల రూపాయలతో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయకతో కలిసి ప్రారంభించి, లబ్ధిదా రులకు అందించిన అనంతరం ఆయన మాట్లా డుతూ, ప్రభుత్వం పేద కుటుంబాలను గుర్తించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని, గత పది సంవత్సరాల కాలంలో ఇల్లు కట్టించి అసంపూర్తిగా వదిలివేగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరమ్మతులు చేసి, అన్ని వసతులు కల్పించి పేదవారికి అందజేశామని పేర్కొన్నారు. ప్రతి నియోజ కవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 387 కోట్ల రూపాయలు శాంక్షన్ చేశారని, ఉగాది లోపు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. నాలుగు సంవత్సరాలలో ప్రతి పేదవానికి ఇల్లు ఇవ్వాలని 20 లక్షల ఇండ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, దశలవారీగా అందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి..

**చింతకాని(మహా):** కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు 2225 రూపాయలు ఇచ్చిన ధరకే కొనుగోలు చేయాలి.. చింతకాని మండలం నాగలవంచ గ్రామంలో మొక్కజొన్న కల్లాల వద్ద తిరిగి, రైతులు సమస్యలు అడిగి తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు నరేంద్ర మోదీ ప్రభుత్వం 2225 రూపాయలు మద్దతు ధర ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంతో మార్క్ ఫెడ్ తరపున ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఖమ్మం జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రైవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధరకే తమ పంటను అమ్ముకోవాల్సి వస్తుందని, రోజుకు ఒక రేటు పెడుతున్నారని తక్కువలో తక్కువ ఒక ఎకరానికి 40000 ఖర్చు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . అకాల వర్షం భయంతో ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ఖమ్మం జిల్లాలో సుమారు ఒక లక్ష పదివేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వ అధికారుల అలసత్వం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

## నూతన డాన్స్ అకాడమీ కరపత్రాల ఆవిష్కరణ



**మధిర మార్చి 23 మహా:** పట్టణానికి చెందిన ప్రముఖ నృత్య కళాకారుడు,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అండ్ తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత కళ్యాణపు నాగరాజు పవర్ యూత్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాడు సరికొత్త హంగులతో ప్రారంభం కానున్న కళా సాధన నృత్య కళానికేతన్ సమ్మర్ మెగా డాన్స్ క్యాంప్ ఆహ్వాన కరపత్రాలను ఆదివారం మధిర ఎస్.హెచ్.ఓ,ఐపిఎస్ అధికారి రుత్విక్ సాయి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులలో దాగివున్న కూచిపూడి, భరత నాట్యం, జానపదం, వెస్ట్రన్ సృజనాత్మక నృత్య కళలను నైపుణ్యాన్ని శిక్షణ పొందేందుకు కళా సాధన నృత్య కళానికేతన్ ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాన్స్ అకాడమీ కొరియోగ్రాఫర్ అండ్ ఆర్గనైజర్ కళ్యాణపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఉపఖండాన్ని ప్రభావితం చేసిన విప్లవ వీరులు



**కొత్తగూడెం, మార్చి 23, మహా:** భగత్ సింగ్,రాజగురు, సుఖదేవులు తమ నిండు ప్రాణాలను అర్పించి భారత ఉపఖండాన్ని ప్రభావితం చేసిన భారత విప్లవ వీరుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి, హిందూ మతోన్మాధ ఫాసిజానికి,కులతత్వానికి, పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా లౌకికవాదం, సోషలిజం కోసం పోరాటాన్ని కొనసాగించాలని. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోస్ కృష్ణ టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ అన్నారు.ఆదివారం నాడు కొత్తగూడెం పట్టణం రూరల్ ప్రాంతాల్లో భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తి చిహ్నమని భగత్ సింగ్ ఆయన సహచరులు రాజ గురు సుఖదేవుల జీవితంలో అసాధారణమైన త్యాగ నిరతితో ప్రాణాలర్పించారని కొని ఆడారు. సామ్రాజ్యవాదం పై రాజీ పడకుండా మతతత్వాన్ని,కులతత్వాన్ని తుదికంటా వ్యతిరేకించి, బూర్జువా,భూస్వాముల పాలనను గట్టిగా తిరస్కరించి భారత సమాజానికి ఏకైక ప్రత్యామ్నాయమైన మార్క్సిజం పట్ల,సోషలిజం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కలిగిన భగత్ సింగ్ లాంటి మహా మేధావిని దేశం కోల్పోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లా సలహాదారుల బోర్డు ఛైర్మన్‌గా రేగూరి

**నేలకొండపల్లి, మార్చి 23 మహా :** వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లా అడ్వైజరీ బోర్డు చైర్మన్ గా నేలకొండపల్లి కి చెందిన రేగూరి హనుమంతరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ సేవలను ముందుంచుతానని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు మారుమూల గ్రామాలలో అందించే విధంగా కార్యచరణ ను రూపొందిస్తున్నానని తెలిపారు. తనకు సేవా చేసేందుకు అవకాశం ఇచ్చిన వాసవి క్లబ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. రేగూరి హనుమంతరావు నియామకం పట్ల పలువురు వాసవి క్లబ్స్ ప్రతినిధులు హర్షం ప్రకటించారు.



# భద్రాద్రి పరిశుభ్రంగా ఉండాలి

## రీ సైక్లింగ్ ద్వారా ఆదాయం

## డంపింగ్ యార్డ్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**మహా భద్రాచలం:** సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా డంపింగ్ యార్డ్ లోనే వేసే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి వాటి ద్వారా ఇటికలు తయారు చేయడం వలన గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మనుబోతుల చెరువు దగ్గర కోటి 40 లక్షల రూపాయలతో కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ ను మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ లోని చెత్త సేకరణకు సంబంధించిన పరికరాలు, చెత్తను గ్రైండింగ్ చేసే మిషన్ ను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని అటువంటి దేవస్థానం ఉన్న భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని అన్నారు. డంపింగ్ యార్డ్ కు తరలించిన పొడి చెత్త ప్రతిరోజు రీసైకిలింగ్ చేయాలని, గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అంతరించిపోతున్న ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు ఖండంతరాలకు తెలిసే విధంగా ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు ఐటీడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలో చిత్రీకరించిన గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను మ్యూజియం బయట ఉన్న పాతకాలపు ఇండ్లను సెల్ఫీ పాయింటును మరియు పాతకాలపు ఆభరణాలను కల్చర్ కు సంబంధించిన ప్రతి వస్తువును ఆయన తిలకించిన అనంతరం మాట్లాడుతూ, గిరిజన మ్యూజియంను సందర్శించగానే నా చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తున్నాయని, పాతకాలపు ఆదివాసి గిరిజనులకు సంబంధించిన కట్టుబొట్టు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కళ్లకు కట్టినట్లు ప్రతీది పెయింటింగ్ రూపంలో సహజంగా అమర్చడం చాలా బాగుందని, మ్యూజియంలోని అన్ని చిత్రాలు సహజంగా ఉన్నట్లు చిత్రీకరించడం పాత తరం గిరిజనుల సంస్కృతికి అద్దం పట్టినట్లు ఉందని, నేటితరం గిరిజన యువతి యువకులు గిరిజనులకు సంబంధించిన ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా అవగాహన కల్పించుకొని ఆచరించేలా మ్యూజియంలో తీర్చిదిద్దారని, చిన్నారులకు ఆటవిడుపుగా క్రీడా ప్రాంగణం యువకులకు బాక్స్ క్రికెట్, సరదాగా బోటింగ్ చేయడానికి చెరువును నిర్మించడం కూడా మ్యూజియానికి అందం చేకూరిందని, ఇంత అందంగా మ్యూజియంలో ముస్తాబు చేసిన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈవో నాగలక్ష్మి, డి ఆర్ డి ఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు ఐటీడీఏ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిఏలు, పీఆర్సీ ఇవ్వలేమనడం సమంజసం కాదు

**కొత్తగూడెం, మార్చి 23, మహా:** ఎస్.టి.యు భవన్ కొత్తగూడెం జిల్లా కార్యాలయం లో జరిగిన జిల్లా కార్యవర్గ సమా వేశలో ఎస్.టి.యు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు బి.చందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయు లకు బకాయి పడిన ఐదు డి.ఎ.లను, జులై 2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని, అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని ప్రకటించటం సరికాదు అని ఉద్యోగ,ఉపాధ్యాయుల గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను మరియూ వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని అధ్యక్షు డిమాండ్ చేసారు. ఎ.స్.టి.యు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. లాల్ మహమ్మద్ మాట్లాడుతూ.... కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో నిర్దిష్ట గడువుతో పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయు లకు మరియు పెన్షనర్లకు మాత్రమే నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం మినహా మరే సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 15 నెలలు కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, నూతన పథకాలకు వేల కోట్ల రూపాయలు కేటాయించి అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన బకాయిలకు డబ్బులు లేవని చెప్పడం చాలా బాధగా ఉంది. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగం. వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రధాన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. గతంలో ముఖ్యమంత్రి స్వయంగా దశల వారిగా ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు అన్ని పరిష్కారిస్తానన్న హామీ ఇచ్చి 15 నెలలు అయినా నేటికి నెరవేరలేదు. ఆర్థిక, ఆర్థికేతర అనే తేడా లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగుల మరియూ రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం లేదని.. ఉపాధ్యా యులలో నెలకొన్న అసంతృప్తి తీవ్రమై పోరాటానికి దారితీసే అవకాశం ఉందని. రాష్ట్ర ప్రభుత్వం




వెంటనే స్పందించి ఐదు డి.ఏ లను, పీ.ఆర్.సి, మరియూ పెండింగ్ బిల్లులను,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్.టి.యు) భద్రాద్రి జిలా ప్రధాన కార్యదర్శి ఎండి.లాల్ మహమ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శంకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి సుబ్బారావు, రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

FOLLOW: @ANNTELUGU
24-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## స్వాతంత్రోద్యమ వీరులకు కొవ్వొత్తులతో నివాళి




**నేలకొండపల్లి, మార్చి 23 మహా:** స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన విప్లవ కెరటాలు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. తొలుత స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి నినాదాలు చేసుకుంటూ పొట్టి శ్రీరాములు సెంటర్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని గడగడలాడించి చిరునవ్వుతో ఉరికొయ్యలను ముద్దాడిన వీరయోధులు భగత్ సింగ్, రాజుగురు సుఖదేవులన్నారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని తద్వారా దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని భగత్ సింగ్, రాజుగురు సుఖదేవులు ఆనాడే చెప్పారన్నారు. వారి స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, దండా సూర్యనారాయణ, డేగల వెంకటేశ్వరరావు, రాసాల నవీన్, పెద్దిరాజు నరసయ్య, దుగ్గి నరసింహారావు, మందడి కోదండ రామారావు, బొడ్డు మధు, ఎల్లమద్ది లెనిన్, కె.వి చారి, తెల్లమేకల శేషుబాబు, రావెళ్ల అజయ్ కుమార్, పోట్ల నగేష్, బొడ్డు బాబు, లింగన్నబోయిన కొండలు కొప్పుల జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో పోరాడుదాం




**మధిర మార్చి 23 మహా:** భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు పాల్గొని ప్రసంగించారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమర జీవులయ్యారు. భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిందనీ మమ్ములను చంపగలరు కానీ మా ఆశయాలను లక్ష్యాలను ఎప్పటికీ చంపలేరు అని వారు తెలిపారని అన్నారు. దోపిడీకి గురయ్యే ప్రతి పేద వాళ్ళకి అండగా పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే అని భారత కమ్యూనిస్టు ఉద్యమ స్థాపనలో భగత్ సింగ్ సహచరులు పనిచేయడం. భారత ప్రజానీకాన్ని కులాలకు మతాలకు అతీతంగా ఐక్యం చేసి ముందుకు నడిపించడం భగత్ సింగ్ వంటి విప్లవకారుల నుండి కమ్యూనిస్టు పార్టీ ఆదర్శాలను స్వీకరించిందని తెలియజేశారు. భగత్ సింగ్ అనుచరుడని అందుకు కమ్యూనిస్టులంతా గర్వపడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఓట్ల శంకర్రావు యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎలిజాల గోపి నాథ్ గ్రామ కార్యదర్శి అల్లూరి నాగేశ్వరరావు అంజి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగం యువతకు ఆదర్శం




**ముదిగొండ మార్చి 23 మహా :** దేశ ప్రజల స్వేచ్ఛ, స్వతంత్రాల కోసం చిన్న వయసులోనే అలుపెరగని పోరాటం చేసిన షాహిద్ భగత్ సింగ్ నేటి యువతకి ఆదర్శమని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అన్నారు. విప్లవయోధులు షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి ముదిగొండలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా భగత్ సింగ్ అమరహై అంటూ నినాదాలతో దేశభక్తిని చాటుతూ జాతీయ జెండాలతో,ర్యాలీ,కాగడాల ప్రదర్శన భారీగా నిర్వహించి భగత్ సింగ్ త్యాగాలను,పోరాటాలను స్మరించుకున్నారు.భూపోరాట అమరవీరుల స్థూపం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బండారు రమేష్ మాట్లాడారు.భగత్ సింగ్ విప్లవం వర్ధిల్లాలని నినాదంతో దోపిడి విధానాలపై గళంమెత్తి నినదించిన వీరుడన్నారు, నూనుగుమీసాల వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన ఉద్యమకారుడు,మహానీయుడు భగత్ సింగ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.భగత్ సింగ్ ఆశయాలను,లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలని బండారు రమేష్ పిలుపునిచ్చారు




# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండా పోరాటాలు

### దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడు భగత్ సింగ్

- దేశ సంపద కొద్దిమంది చేతులోనే కేంద్రీకృతమై ఉంది
- బిజెపి మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జగ్గుల జాన్ వెస్లీ



**బోనకల్ , మహా:** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన పోరాటయోధుడు భగత్ సింగ్ అని ఆయన స్ఫూర్తితోనే దేశంలో పోరాటాలు నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. మండల పరిధిలోనే పెద్దబీరవల్లి గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభా వేదికపై భగత్ సింగ్ చిత్రపటానికి జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం భగత్ సింగ్ వర్ధంతి సభకి సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆనాడు భారతదేశాన్ని పరిపాలన చేస్తున్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన ప్రాణాలను అర్పించారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఉరుకంబమెక్కి ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడని కొనియాడారు. ఆనాడు భగత్ సింగ్ ఏ ఆశయం కోసం అయితే పోరాటం చేశాడో నేడు ఆ ఆశయాలకు భిన్నంగా పాలకులు పరిపాలన చేస్తున్నారని విమర్శించారు,దేశ సంపద మొత్తం కొద్దిమంది పెట్టుబాడుదారుల బూర్జువా కార్పొరేట్ సంస్థల ఆధీనంలో కేంద్రీకృతమై ఉందన్నారు.దేశ ప్రజలందరికీ చెందాలని ఆ విధంగా భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.దేశ సంపద ప్రజలందరికీ చెందాలని భగత్ సింగ్ ఆశ్రయమన్నారు, ఎర్రజెండా సమానత్వం కోసం పోరాటం చేస్తుందన్నారు ఎర్రజెండా ముందుకు రాకుండా పెట్టుబడు దారులు అడ్డుకుంటున్నారని ఇది ఎంతో కాలం కొనసాగదాన్ని స్పష్టం చేశారు,మతోన్మాదం పేరుతో బిజెపి దేశంలో ఘర్షణలు సృష్టిస్తుందని విమర్శించారు,బిజెపి అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరమన్నారు, ప్రజలందరూ ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు, అంటరానితనం కోసం అసమానతల నిర్మూలన కోసం ఎర్రజెండా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు,నేడు అన్ని రంగాలలో అన్ని వ్యవస్థలలో అసమానతలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు,86 వేల కోట్లు మాత్రమే ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం కేటాయించిందన్నారు విద్య వైద్యం ఉచితంగా ప్రభుత్వం అందించాలని కానీ పాలకులు ఆ విధంగా చేయకుండా పేద ప్రజల జీవితాలతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు, పరిపాలన చేతకాకపోతే ఎర్రజెండాకు అప్పగిస్తే చేసి చూపిస్తామని సవాల్ విసిరారు ఉస్మానియా గాంధీ ఆసుపత్రిలో పేదలు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ,బోనకల్ మండలం రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చార, పెద్దబీరవల్లి, బోనకల్ మండలంలో జరుగుతున్న పోరాటాల స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం అభివృద్ధికి పోరాటాలు నిర్వహిస్తామన్నారు.అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు యనమద్ది సత్యనారాయణ పొన్నం వెంకటేశ్వరరావు చింతలచెరువు కోటేశ్వరరావులను శాలువాలతో జాన్ వెస్లీ పోతునేని సుదర్శన్ రావు సన్మానించారు. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి ప్రసాద్ సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గ వేటి సరళ, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వర రావు, బండి పద్మ, మాదినేని రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, దొండపాటీ నాగేశ్వరరావు, వాసిరెడ్డి వరప్రసాదరావు సేలం నరసింహారావు ఐలు రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు, మధిర రూరల్, చింతకాని మండలాల కార్యదర్శులు మంద సైదులు రాచబంటి రాము పెద్దబీరవల్లి సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.